# ఆదిలాబాద్ వార్త



మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్

మంగళవారం 9, డిసెంబర్ 2025


## పేదల సొంతింటి కళ సాకారం అవ్వాలి

✳ ఎమ్మెల్సీ దండే విఠల్

పెంచికల్‌పేట్, డిసెంబర్ 08, ప్రభాతవార్త :

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకం పురోగతిని పరిశీలించేందుకు సోమవారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ మండలంలోని ఎల్లూర్ గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన లబ్ధిదారుడు జాడి సంతోష్ ఇంటిని సందర్శించి నిర్మాణ పనులను పరిశీలించారు. పర్యవేక్షణ అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పథకం పేదల సొంతింటి కళను నిజం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రజాపథకం అని అన్నారు. లబ్దిదారులకు బిల్లులు సమయానికి అందేలా అధికారులు కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేయాలి. ఏ ఒక్క లబ్ధిదారుడు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి రాకూడదని సూచించారు. గ్రామాల్లో ఇండ్ల నిర్మాణ పనుల నాణ్యత, పురోగతిపై అధికారులు మరింత శ్రద్ధ పెట్టి వేగవంతంగా నిర్మాణాలు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సముద్రాల రాజన్న, చంద్రకాంత్, అతహబేగ్, కృష్ణ, సదాశివ్ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల నిర్వహణలో స్టేజ్ 2 ఆర్‌ఓల పాత్ర కీలకం



✳ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

ఆసిఫాబాద్, డిసెంబర్ 8, ప్రభాతవార్త

రెండో సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు జరుగనున్న ఎన్నికల నిర్వహణలో స్టేజ్ 2 ఆర్‌ఓల పాత్ర కీలకమైనదని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి లతో కలిసి మొదటి, రెండవ విడత సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నిక నిర్వహణలో భాగంగా స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 3 విడతలుగా సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని, ఎన్నికల నిర్వహణ, ఓట్ల లెక్కింపు, ఉప సర్పంచ్ ఎన్నిక ప్రక్రియను ప్రశాంతంగా నిర్వహించాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణ పూర్తి పారదర్శకంగా జరగాలని, ఎలాంటి పొరపాట్లకు, వివాదాలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ జరిగేలా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని తెలిపారు. అధికారులు తమకు కేటాయించిన గ్రామపంచాయతీలలో ఎన్నికల కొరకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని, ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రంలో ఎన్నికల సామాగ్రి, పోలింగ్ సిబ్బందిని పోలింగ్ కేంద్రాలకు తరలించి ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించాలని తెలిపారు. పోలింగ్ రోజున ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఎన్నికలు నిర్వహించి అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుండి మొదటిగా వార్డు సభ్యుల స్థానాలకు, అనంతరం సర్పంచ్ స్థానానికి ఓట్ల లెక్కింపు చేపట్టి, ఉప సర్పంచ్‌ను మిగతా 2లో..

## ప్రజలు ఎన్నికల ప్రవర్తన నియమావళిని పాటించాలి



### ✪ ఎన్నికలకు పటిష్ట పోలీస్ బందోబస్త్ ఏర్పాటు

ఆసిఫాబాద్, డిసెంబర్ 8, ప్రభాతవార్త :

రానున్న గ్రామపంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణను మరింత బలపరచే లక్ష్యంతో సోమవారం పోలీసు ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితికా పంత్, ఎఎస్పీ చిత్తరంజన్, ఎస్హెచ్ఓ బాలాజీ వరప్రసాద్, పోలీస్ సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది పట్టణంలోని ప్రధాన రహదారుల వెంట ఫ్లాగ్మా మార్చ్ కొనసాగించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రానున్న గ్రామపంచాయతీ ఎన్నికలను స్వేచ్ఛాయుతంగా, నిష్పాక్షికంగా, శాంతియుతంగా జరగడానికి పోలీస్ భద్రత పూర్తిచేసినట్లు తెలిపారు. ప్రజల్లో నమ్మకం పెంపొందించడం, శాంతి భద్రతల పరిస్థితులను పర్యవేక్షించడం, ఎన్నికల సమయంలో అసాంఘిక, అవాంఛనీయ చర్యలను మిగతా 2లో..

## ఈవిఎం గోదాం వద్ద పటిష్టమైన బందోబస్తు చర్యలు

✢ మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

నస్పూర్, డిసెంబర్ 8, ప్రభాతవార్త

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు భద్రపరిచిన గోదాము వద్ద పటిష్టమైన బందోబస్తు చర్యలు చేపట్టడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్‌లో గల ఈవిఎం గోదామును జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి సందర్శించి బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ మిగతా 2లో..



## గ్రామ పంచాయతీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

✳ నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

– నిర్మల్ పట్టణం, డిసెంబర్ 08, ప్రభాతవార్త 2లో..




## యువకులు రాజకీయాల్లో ముందుండాలి: బోథ్ ఎమ్మెల్యే

నేరడిగొండ, డిసెంబర్ 8, ప్రభాతవార్త:

భవిష్యత్తు యువకులదే యువకులు రాజకీయ రంగాల్లో ముందుండాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. సోమవారం ఇమ్రాన్ ఖాన్ ఆధ్వర్యంలో గుడిహత్నూర్ మండలంలోని డొంగర్‌గావ్ గ్రామానికి చెందిన మోరే నరేష్, యువకులు, కార్తీక్ ఆధ్వర్యంలో బజార్‌హత్నూర్ మండలంలోని దేగామ గ్రామానికి చెందిన యువకులు ఆదిత్య, క్రాంతి, విఘ్నేష్, నగేష్‌లు బీఆర్ఎస్‌లో చేశారు. వారికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కండువాలు కప్పి పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ యువకులు రాజకీయ రంగాలలో ముందుండాలని రానున్న భవిష్యత్తు యువకులదేనని అన్నారు. యువకులకు అన్ని విధాలుగా అండగా ఉంటానని గ్రామంలో ఏ సమస్య ఉన్న అన్నగా మిగతా 2లో..

## ఎన్నికల నిర్వహణలో స్టేజ్ 2 ఆర్ఓల పాత్ర కీలకం

(మొదటిపేజీ తరువాయి)

ఎన్నుకోవాలని తెలిపారు. కౌంటింగ్ ముందు పిఓ డైరీ, బ్యాలెట్ పేపర్, అకౌంట్ పేపర్ సీల్, అకౌంట్ స్టాట్యూటరీ, నాన్ స్టాట్యూటరీ కవర్లను పరిశీలించాలని, ఏజెంట్ల సమక్షంలో కౌంటింగ్ చేపట్టాలని, జోనల్ అధికారులను సమన్వయం చేసుకోవాలని తెలిపారు. ఓట్ల లెక్కింపు సమయంలో పూర్తి పారదర్శకంగా వ్యవహరించాలని, పోలింగ్ కేంద్రంలో శాంతిభద్రతలపై పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు ఉషన్న, ఆసిఫ్, స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

**నిర్మల్ పట్టణం, డిసెంబర్ 08, ప్రభాతవార్త**

గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లను చేస్తున్నామని నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, సంబంధిత అధికారులతో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఎన్నికలు నిర్వహించే అన్ని పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లు తక్షణమే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియలో ఎటువంటి లోటుపాట్లు కలగకూడదని అన్నారు. ఆన్‌లైన్ మాధ్యమం ద్వారా సమావేశంలో పాల్గొన్న తహసీల్దారులు, ఎంపీడీవోలకు మరొకసారి ఎన్నికల నిర్వహణ విధివిధానాలపై సూచనలు చేశారు. ఎన్నికల నిర్వహణలో జాగ్రత్తగా వ్యవహరించాలని చెప్పారు. ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రంలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ఎన్నికల సిబ్బంది, సామాగ్రి తరలింపునకు సరిపడినన్ని వాహనాలు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఏఎస్పీ ఉపేంద్ర రెడ్డి, డిపిఓ శ్రీనివాస్, డీఈవో భోజన్న, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈవిఎం గోదాం వద్ద పటిష్టమైన బందోబస్తు చర్యలు

(మొదటిపేజీ తరువాయి)

ఓటింగ్ యంత్రాల గోదాము వద్ద పోలీసు సిబ్బంది సమన్వయంతో పటిష్టమైన బందోబస్తు చేపట్టడంతో పాటు 24 గంటలు సి.సి. కెమెరాల ద్వారా పర్యవేక్షి ంచడం జరుగుతుందని తెలిపారు. భద్రత సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని తెలుపుతూ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యువకులు రాజకీయాల్లో ముందుండాలి: బోథ్ ఎమ్మెల్యే



(మొదటిపేజీ తరువాయి)

ఆదుకుంటానని అన్నారు. అనంతరం యువకులు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ బలపరచిన అభ్యర్థిని సర్పంచ్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని తెలిపారు.

## ఘనంగా సంతాజీ జగన్నాడే మహారాజ్ జయంతి వేడుకలు

**ఆసిఫాబాద్, డిసెంబర్ 8, ప్రభాతవార్త :**



అచల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఆసిఫాబాద్ కేంద్రంలోని దస్నాపూర్ లో సంత్ శిరోమణి శ్రీ సంతాజీ జగన్నాడే మహారాజ్ 401వ జయంతి వేడుకల్లో ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంతాజీ జగన్నాడే మహారాజ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ అలిబిన్ అహ్మద్, అచల గాండ్ల తేలి సంఘం జిల్లా అధ్యక్షుడు సందీప్, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మెంగ్రే ఆకాష్, కోశాధికారి మెంగ్రే సంతోష్, మండల అధ్యక్షుడు బిజ్జు, వివిధ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు ఎన్నికల ప్రవర్తన నియమావళిని పాటించాలి

(మొదటిపేజీ తరువాయి)

అరికట్టడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యమన్నారు. అనుమతి లేకుండా ఎలాంటి ర్యాలీలు నిర్వహించరాదని అన్నారు. ప్రజలు ఎన్నికల నియమాలను పాటించాలని, డబ్బులు, మద్యం, బహుమతుల ద్వారా ఓటర్లను ప్రభావితం చేసే ప్రయత్నాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో 3 ప్రధాన చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేశామని అన్నారు. మొదటి విడత 11 న జరిగే ఎన్నికలకు జిల్లాలో 650 మంది పోలీస్ శాఖ నుండి, 250 ఇతర శాఖలకు సంబందించిన వారిని బందోబస్త్ నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో నిరంతరం వాహనాల తనిఖీ నాకబందీ నిర్వహిస్తున్నట్లు, అనుమానిత వ్యక్తులు వాహనాల పట్ల క్షుణ్ణంగా పరిశీలిస్తున్నమని తెలిపారు. డిసెంబర్ 9న సాయంత్రం 5 గంటల నుండి మద్యం దుకాణాలకు అనుమతి లేదని, ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఈ ఫ్లాగ్ మార్చ్ లో సబ్ ఇన్స్పెక్టర్లు, పోలీస్ సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థులకు నాసా కిట్లను అందజేస్తున్న డీఎస్పీ వహీదుద్దీన్

## శ్రీ చైతన్య స్కూల్ బ్రాంచ్ విద్యార్థులను అభినందించిన డీఎస్పి వహిరుద్దీన్

**కాగజ్‌నగర్ రూరల్, డిసెంబర్ 8, ప్రభాతవార్త :**

సిర్పూర్ కాగజ్‌నగర్ శ్రీ చైతన్య స్కూల్ బ్రాంచ్ విద్యార్థులు నాసా కోసం ప్రాజెక్టు సిద్ధం చేయడం అభినందనీయమని కాగజ్‌నగర్ డీఎస్పి వహీదుద్దీన్ అన్నారు. సోమవారం డీఎస్పీ కార్యాలయంలో ప్రాజెక్టు సిద్ధం చేయడానికి విద్యార్థులకు ఉపయోగపడే నాసా కిట్లను అందచేశారు. ప్రతి సంవత్సరం శ్రీ చైతన్య నుంచి అత్యధిక సంఖ్యలో విద్యార్థులు నాసా ప్రాజెక్టులకు తమ పేర్లను నమోదు చేసుకుంటున్నారని, గత సంవత్సరం నాసా ప్రాజెక్టులో సిర్పూర్ కాగజ్‌నగర్ బ్రాంచ్ విద్యార్థులు జాతీయస్థాయిలో మూడో బహుమతిని పొందారని ప్రిన్సిపాల్ దుర్గం సంతోష్ అన్నారు. మంచిర్యాల జోన్ ఏజీఎం అరవింద్ రెడ్డి, కోఆర్డినేటర్ నాగరాజు విద్యార్థులను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో డీన్ శ్రీనివాస్ గౌడ్, నాసా ఇన్చార్జి రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.



## విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

**- కాగజ్‌నగర్ రూరల్ సీఐ కుమారస్వామి**

**కాగజ్‌నగర్ రూరల్, డిసెంబర్ 8, ప్రభాతవార్త :**

కాగజ్‌నగర్ పట్టణంలోని జిల్లా పరిషత్ హై స్కూల్‌లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సోమవారం జోనల్ స్థాయి అండర్-14 బాక్సింగ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు కాగజ్‌నగర్ రూరల్ సీఐ కే. కుమారస్వామి, రూరల్ ఎస్ఐ సందీప్‌కుమార్ ముఖ్యఅతిథులుగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ కుమారస్వామి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. జోనల్ స్థాయిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో రాణించాలని అన్నారు. జోనల్ స్థాయి పోటీలలో ప్రతిభ కనబర్చి పలువురు విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపికైట్లు ఎస్‌జిఎఫ్ సెక్రటరీ వెంకటేష్ తెలిపారు. కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాకు చెందిన అండర్-14 విభాగంలో విక్రమ్ తేజ 28-30 కిలోల విభాగంలో గోల్డ్ మెడల్ సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాడు. అదేవిధంగా అండర్ -19 విభాగంలో సుమిత్ తివారి 63-67 కిలోల విభాగంలో గోల్డ్, అంకిత్ 57-60 కిలోల విభాగంలో గోల్డ్, ప్రభాత్ 69-75 కిలోల వర్గంలో గోల్డ్ మెడల్స్ సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత పొందారు. త్వరలో వరంగల్‌లో జరగనున్న రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలలో వీరు పాల్గొంటారని ఎస్‌జిఎఫ్ సెక్రటరీ వెంకటేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షులు వేమూర్ల మధు, సెక్రటరీ మధురై శేఖర్, జెడ్పీఎస్ పీడీ ఇంద్ర, సీనియర్ పీడీ సాంబశివరావు, సీనియర్ బాక్సర్లు సాయి,శివ, వంశీ పాల్గొన్నారు.

## ఆదరించండి అభివృద్ధి చేసి చూపిస్తాం

**- ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు**

**సిర్పూర్ (టి), డిసెంబర్ 8 ప్రభాతవార్త**

సిర్పూర్ (టి) మండలంలోని ఆచెల్లి గ్రామపంచాయతీ సర్పంచ్‌గా రాచర్ల రజిని మహేష్‌నీ ఆశీర్వదించి గెలిపిస్తే పంచాయతీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే హరీష్‌బాబు బలపరుస్తున్న అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అని అన్నారు. గ్రామపంచాయతీలో రోడ్లు మంచినీటి వసతి నిరుపేదలకు ప్రభుత్వపరంగా అందే పథకాలు అందేలా కృషి చేస్తానని పంచాయితీ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని రాచర్ల రజిని మహేష్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఇన్చార్జులు సిద్ధం శ్రీనివాస్ విశాల్ మాజీ కౌన్సిలర్ విశ్వేశ్వరరావు మాజీ జెడ్పిటిసి నీరటిరేఖా సత్యనారాయణకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శాంతియుత ఎన్నికలే పోలీసుల లక్ష్యం

**- బెల్లంపల్లి ఏసిపి రవికుమార్**

**తాండూర్, ప్రభాతవార్త :**



పంచాయితీ ఎన్నికలు శాంతియుతంగా నిర్వహించడమే పోలీసుల లక్ష
్యమని బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ అన్నారు. సుభద్ర కాలనీ, రాజీవ్ నగర్, ఐబి అండర్ బ్రిడ్జి తదితర గ్రామాలలో సోమవారం పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఎన్నికలలో ఎలాంటి అక్రమాలు, డబ్బు పంపిణీ, బెదిరింపులు, ఓటర్లపై ఒత్తిడి వంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాల్లో శాంతి భద్రత కాపాడేందుకు ప్రత్యేకంగా ఫ్లాగ్ మార్చ్, పెట్రోలింగ్ చేస్తున్నట్టు తెలిపారు. ప్రతి ఓటు విలువైనదని ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేయడానికి అన్ని రకాల పటిష్టమైన భద్రతపరమైన బందోబస్త్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛగా ఓటు వినియోగించుకోవాలని కోరారు. సంబంధిత ఎన్నికల అధికారుల నుంచి అనుమతి పొందకుండా అభ్యర్థులు బహిరంగ సభలు ఊరేగింపులు నిర్వహించొద్దన్నారు. కార్యక్రమం తహసిల్దార్ జ్యోత్స్న, సిఐ దేవయ్య, ఎంపీడీవో శ్రీనివాస్, ఎస్సైలు కిరణ్ కుమార్, సౌజన్య, భాస్కర్ రావు, విజయ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీస్ శాఖ ఏ ఒక్కరికో సొంతం కాదు

**ఆసిఫాబాద్, డిసెంబర్ 8, ప్రభాతవార్త:**



పోలీస్ శాఖ ఏ ఒక్కరికో సొంతం కాదని, ఆలా అనుకుంటే పొరపాటేనని ఎస్హెచ్ఓ బాలాజీ వరప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం ఆసిఫాబాద్ మండలంలోని బాబాపూర్, బురుగుడలో పోలీస్ సిబ్బందితో కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్హెచ్ఓ మాట్లాడుతూ నేనేం చేసినా చెల్లుతుందంటూ ప్రవర్తిస్తే చట్టం చూస్తూ ఊరుకోదని తన పని తాను చేసుకుంటూ పోతుందని అసాంఘిక శక్తులను హెచ్చరించారు. యావత్ ప్రజానీక శాంతి భద్రతల పర్యవేక్షణలో పోలీసులు ముందుంటారన్నారు. పోలీసులు నిత్యం ప్రజల వెన్నంటి ఉంటారనే నమ్మకాన్ని కలిగించడమే ఫ్లాగ్ మార్చ్ లక్ష్యమని పేర్కొన్నారు. పోటీలో ఉన్న అభ్యర్థులంతా ఎన్నికల నియమాలకు లోబడి నడుచుకోవాలని అన్నారు. సమస్యలు సృష్టించే వారిని గుర్తిస్తూ ముందస్తుగా ఆయా మండలాల తహశీల్దార్ ల ముందు బైండోవర్ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రైనీ బీట్ ఆఫీసర్ల పర్యటన

**సిర్పూర్(టి), డిసెంబర్ 8, ప్రభాతవార్త :**

తెలంగాణ ఫారెస్ట్ అకాడమీ 38వ బ్యాచ్ ట్రైనీ బీట్ ఆఫీసర్లు, క్షేత్ర పర్యటనలో భాగంగా సిర్పూర్ రేంజ్ లోని ఇటుకలపహాడ్ లో పర్యటించారు. ప్లాంటేషన్ ను విజయవంతం చేయడానికి తీసుకున్న చర్యలను, టైగర్ ట్రాకింగ్ చేస్తున్న విధానాన్ని ఇంచార్జ్ ఎఫ్ఆర్వో ప్రవీణ్ కుమార్ ట్రైనీ బీట్ ఆఫీసర్లకు తెలియజేశారు. అడవుల అభివృద్ధి, వన్య ప్రాణుల సంరక్షణ మరియు ప్లాంటేషన్ ను విజయవంతం చేసిన విధానం అందరికీ ఆదర్శమని అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ కృష్ణ ప్రసాద్, ఎఫ్ఆర్ఓ ప్రవీణ్ కుమార్, సెక్షన్ ఆఫీసర్ మోహన్ రావు, బీట్ ఆఫీసర్లు నరేశ్, అరుణ్ రెడ్డి, వాచర్లు పాల్గొన్నారు.





ప్రచారం చేస్తున్న చారులత

## అదరిస్తే అభివృద్ధి చేస్తా

### - ఉట్నూర్ సర్పంచ్ అభ్యర్థి చారులత రాథోడ్

**ఉట్నూర్, డిసెంబర్ 08, ప్రభాతవార్త:**

ఆదరిస్తే అభివృద్ధి చేస్తానని సర్పంచ్ అభ్యర్థి చారులత రాథోడ్ అన్నారు. సోమవారం ఉట్నూర్ పట్టణంలోని శాంతినగర్, సేవాదాస్‌నగర్‌తో పాటు తదితర వాడాలో తిరుగుతూ ప్రచారాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చారులత రాథోడ్ మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్ రావడంతో తను సర్పంచ్ బరిలో దిగానని, గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉండి సేవాలాందిస్తానని హామీ ఇచ్చారు. ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని కోరారు.



అవగాహన కల్పిస్తున్న ప్రిన్సిపల్

## స్వీయ రక్షణ కోసం అవగాహన

**ఇచ్చోడ, డిసెంబర్ 8, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు స్వీయ రక్షణపై అవగాహన కల్పించారు. స్వీయ రక్షణలో మెలకువలు నేర్పించారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం సరస్వతి మాట్లాడుతూ మహిళలు ఆర్టీసీ, రైలు, ఇతర ప్రయాణ మార్గాలలో ప్రయాణించేటప్పుడు, ప్రమాదకర పరిస్థితుల్లో సురక్షితంగా ప్రయాణించేలా తెలంగాణ పోలీస్ శాఖ ప్రవేశపెట్టిన ఉమెన్ సేఫ్ మొబిలిటీ ఆప్‌ను ఏ విధంగా వినియోగించుకోవాలో వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఆధ్యాపకులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్‌పై నుంచి పడి వలస కూలీ మృతి

**సారంగాపూర్, డిసెంబర్ 08, ప్రభాతవార్త:**

ట్రాక్టర్‌పై నుండి పడి వలస కూలి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. ఎస్సై శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని చించొలి(బి) గ్రామంలో ఒరిస్సాకి చెందిన వలస కూలీ భానుమతి(30) ట్రాక్టర్ పై నుండి కింద పడడంతో తలకు గాయమైందని, నిర్మల్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మరణించిందని తెలిపారు. మృతురాలు భర్త జగమండ్ ఇద్దరు గత మూడు సంవత్సరాల నుండి చించొలి(బి)లో లేబర్ పని చేసుకుంటూ బ్రతుకుతున్నారని, ఆదివారం రాత్రి సుమారుగా 9 గంటల సమయంలో ఆమె భర్త జగమండ్ ట్రాక్టర్‌ను వేగంగా నడుపుతూ నిరక్ష్యంగా బ్రేకులు వేయడంతో ఆమె కిందపడడం వల్ల తలకి బలమైన గాయం అయింది. వెంటనే నిర్మల్ ఏరియా ఆసుపత్రికి తీసుకువెళ్లారని చికిత్స పొందుదు మరణించిందని తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



ప్రమాదంలో మృతిచెందిన భానుమతి

# ప్రతి ఒక్కరు భక్తి మార్గంలో నడవాలి

### బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**ఇచ్చోడ, డిసెంబర్ 8, ప్రభాతవార్త:**

ప్రతి ఒక్కరు భక్తి మార్గంలో నడవాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. సోమవారం ఇచ్చోడ మండల కేంద్రంలోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయ 11వ వార్షికోత్సవ కార్యక్రమానికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు. ఎమ్మెల్యేను కమిటీ సభ్యులు సన్మానించారు. ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామస్తులు, గోల్డెన్ లీఫ్ స్కూల్ యాజమాన్యం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలందరూ భక్తి మార్గంలో నడవాలని, సంవత్సరానికి ఒకసారి తీసుకునే దీక్ష ఆధ్యాత్మికతతో పాటు శారీరక, మానసిక ఆరోగ్యానికి దోహదం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మల్లేశ్వర్ రెడ్డి, బిఆర్ఎస్ మండల కన్వీనర్ కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ ప్రీతం రెడ్డి, మామిడి విజయ్



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న ఆలయ కమిటి సభ్యులు

స్వామితో పాటు మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మార్కెట్ కమిటీ చైర్మన్‌ను పరామర్శించిన శ్రీహరిరావు

**సారంగాపూర్, డిసెంబర్ 08, ప్రభాతవార్త:**

నిర్మల్ జిల్లా సారంగాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ హాది నానమ్మ వాజీద్బి ఇటీవల అనారోగ్యం కారణంగా కన్నుమూశారు. ఈ విషయం తెలుసుకున్న నిర్మల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కూచారి శ్రీహరిరావు స్వర్ణ గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ భగవంతుడు కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని అని తెలిపారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బొల్లోజు నరసయ్య, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంబడి రాజేశ్వర్, ఎంబడి రాకేష్, అతీక్ అహ్మద్, కొట్టె శేఖర్, గాజుల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## మాజీ మంత్రిని కలిసిన కంకేట సర్పంచ్ అభ్యర్థి

**సారంగాపూర్, డిసెంబర్ 08, ప్రభాతవార్త:**

మండలంలోని కంకెట గ్రామ సర్పంచ్ అభ్యర్థి బోడిగేలా రాహుల్ నామినేషన్ వేసిన అనంతరం సోమవారం మాజీ మంత్రి అల్లోల్ల ఇంద్ర కరణ్ రెడ్డిని నిర్మల్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పథకలు చూసి తాను కాంగ్రెస్ పార్టీలో చేరానని తెలిపారు. ఆయన వెంట మాజీ అడెల్లి టెంపుల్ డైరెక్టర్ గజానంద్ రావు, కాంగ్రెస్ పార్టీ సారంగాపూర్ మండల సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ సాక్ పెల్లి సురేందర్, కంకెట గ్రామ కాంగ్రెస్ నాయకులు నారాయణ ఉన్నారు.

## బాబాసాహెబ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు నడుము బిగించాలి

### - వాంకిడిలో ఘనంగా దమ్మ చక్ర పరివర్తన దీక్ష దివస్

**వాంకిడి, డిసెంబర్ 8, ప్రభాతవార్త :**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్క బహుజనుడు నడుము బిగించ వలసిన అవసరం ఉన్నదని భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహల్కార్ అన్నారు. సోమవారం స్థానిక జేత్వాన్ బుద్ధ విహార్ లో నిర్వహించిన 69వ ధమ్మ చక్ర పరివర్తన దీక్ష దివస్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 1956 అక్టోబర్ 14 న నాగపూర్ పట్టణంలో భారత దేశంలోని దాదాపు 9 లక్షల మందితో బౌద్ధ దమ్మ దిక్షను తీసుకున్న అనంతరం 1960 డిసెంబర్ 8 న వాంకిడి మండల కేంద్రంలో బౌద్ధ దమ్మ దీక్షను ఇవ్వడం జరిగిందని, అప్పటి నుండి దీక్ష దివస్ ను మండల కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. అనంతరం భారతీయ బౌద్ధ మహా సభ గౌరవ అధ్యక్షులు జయరాం ఉప్రే మాట్లాడుతూ 1960 డిసెంబర్ 8 గురువారం రోజు మహారాష్ట్ర లోని చంద్రపూర్ జిల్లా అప్పటి భారతీయ బౌద్ధ మహా సభ అధ్యక్షులు శ్రీహరి దేవాజి కోబ్రాగడే వాంకిడిలో మొదటిసారి బౌద్ధ దమ్మ దీక్షను ఇవ్వడం జరిగిందని అన్నారు. దీక్ష అనంతరం సాంస్కృుృతిక కార్యక్రమాలను నిర్వహించి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని అనేక గ్రామాలలో బౌద్ధ దమ్మ దీక్షను ఇవ్వడంతోపాటు ప్రచారం కూడా చేయడం జరిగిందని ఆయన అన్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి విజయపురి, కార్యదర్శి రోషను ఉప్రే, సమాజ అధ్యక్షులు రాజేశ్వరి ఉప్రే, బౌద్ధ ఉపాసకులు పాండుజీ జాడే, సిద్ధార్థ వయువజన మండలి నాయకులు దీపు, స్వాగత్, హేమంత్, ప్రకాష్, జీవన్ , రాకేష్, లహను, భీమ్రావు,తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికలు శాంతియుతంగా జరపాలి

### - ఎస్పీ అఖిల్ మహాజన్

**నార్నూర్, డిసెంబర్ 08, ప్రభాతవార్త:**

ఎన్నికలను శాంతి యుతంగా జరపాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక గాంధీ చౌక్‌లో ప్రజలతో మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. అవాంఛిత సంఘటనలకు అవకాశం ఇవ్వవద్దన్నారు. నిబంధనలు అతిక్రమించే వారిపై చట్టపరమైన చార్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సైబర్ నేరాల పట్ల జాగ్రత్త వహించాలన్నారు. ఆయన వెంట అడిషనల్ ఎస్పీ కాజల్ సింగ్, సిఐ అంజమ్మ, గ్రామస్థులు ఉన్నారు.



## మందమర్రి శ్రీ చైతన్య పాఠశాలలో సానా కిట్ల అందజేత

**మందమర్రి, డిసెంబర్ 08, ప్రభాతవార్త**

మందమర్రి పట్టణ కేంద్రంలో గల శ్రీ చైతన్య పాఠశాలలో సోమవారం నాసా కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు నాసా కిట్టు అందజేసినారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా మందమర్రి ఎస్.ఐ రాజశేఖర్ పాల్గొని విద్యార్థుల అందరికీ నాసా కిట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజశేఖర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. శ్రీ చైతన్య పాఠశాలలో విద్యతో పాటు విజ్ఞానదాయకమైన కార్యక్రమాలను నిర్వహించడం ఆనందదాయకమైన విషయమని అన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన పాఠశాల యాజమాన్యాన్ని అభినంధించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏ.జి.యం అరవింద్ రెడ్డి, అకాడమిక్ కో ఆర్డినేటర్ బి.నాగరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.రమేష్, అకాడమిక్ డీన్ కె.రవికుమార్, ప్రైమరి ఇంచార్జ్ ఎన్.సునిత, ప్రిప్రైమరి ఇంచార్జ్ ఎ. తిరుమల, నాసా ఇంచార్జ్ అతిథులతోపాటు పాఠశాల ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## శ్రీరాంపూర్ ఏరియాలో పర్యావరణ, అటవీ సలహాదారు పర్యటన

**నస్పూర్, డిసెంబర్ 8, ప్రభాతవార్త**

సింగరేణి సంస్థ పర్యావరణ, అటవీ సలహాదారులు ఎంసీ పరిగెన్ సోమవారం శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్‌తో కలిసి గనుల లీజ్ అంశాలు, పర్యావరణ అనుమతులపై చర్చించారు. వారు ఇందారం ఉపరితల గని పరిసర ప్లాంటేషన్‌ను, నర్సరీ నిర్వహణ పద్ధతులను పరిశీలించి, సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంసీ పరిగెన్ మాట్లాడుతూ, ప్లాంటేషన్‌లో మొక్కలను సమర్థవంతంగా సంరక్షించడం ప్రశంసనీయమని, భవిష్యత్తులో మరింత విస్తృత స్థాయిలో మొక్కలను పెంచాలని సూచించారు. ఇలాంటి పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డీజీఎం (ఫారెస్ట్) హరి నారాయణ ,ఎస్టేట్స్ అధికారులు వి. మహేష్, ఎన్. మహేష్ తదితర అధికారులు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న ఎంసీ పరిగెన్

## ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఏటిడిఓ

**లక్షెట్టిపేట, డిసెంబర్ 08, ప్రభాతవార్త**



పట్టణంలోని ఆశ్రమ పాఠశాలను మంచిర్యాల జిల్లా సహాయ గిరిజన అభివృద్ధి అధికారి యు. సురేష్ ఆకస్మికంగా తనిఖీచేసినారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలోని 10 వ తరగతి విద్యార్థినులను ఉద్దేశించి బాగా చదివి ఉన్నత స్థాయిలో ఉండాలని తెలిపారు. పాఠశాల సిబ్బంది సమావేశంలో పాఠశాల అభివృద్ధి కొరకు అందరూ సమిష్టగా పనిచేయాలని, విద్యార్థుల అభివృద్ధి లక్ష్యంగా పని చేయాలని తెల్పినారు. హాస్టల్‌లోని స్టోర్ గది, వంటగది, పాఠశాల పరిసరాలను పరిశీలించి సంతృప్తి చెందినారు. ఈ కార్యక్రమములో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రంగు సత్యనారాయణ, స్పోర్ట్స్ అధికారి బండ జీవరత్నం, వార్డెన్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సర్టిఫికెట్లను అందజేస్తున్న దృశ్యం



ప్రయోగాలను పరిశీలిస్తున్న జాతీయ హరిత దళం కోఆర్డినేటర్ విద్యాసాగర్

### జాతీయ హరితదళం ఆధ్వర్యంలో

# వ్యర్థం నుంచి అర్థంపై డివిజన్ స్థాయి విద్యార్థుల ప్రదర్శన

**కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :**

కాగజ్‌నగర్‌లోని డివిజనల్ జిల్లా సైన్స్ కేంద్రంలో జాతీయ హరిత దళం ఆధ్వర్యంలో ఖవ్యర్థం నుండి అర్థముగ అనే అంశంపై సోమవారం డివిజనల్ స్థాయి ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమమును జ్యోతి ప్రజ్వలన చేసి స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి ప్రారంభించారు. ఆయా పాఠశాలల విద్యార్థులు వివిధ రకాల ప్రయోగాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా శ్రీదేవి మాట్లాడుతూ విద్యార్థుల్లో ఇలాంటి ప్రదర్శనలు విద్యార్థులకు పర్యావరణ సృజనాత్మకతను కలగచేస్తాయని పేర్కొన్నారు. జాతి హరిక దళం కోఆర్డినేటర్ విద్యాసాగర్ మాట్లాడుతూ జాతీయ హరిత దళం ఆధ్వర్యంలో చేపడుతున్న వివిధ కార్యక్రమంలో ద్వారా విద్యార్థి దశ నుండి విద్యార్థుల్లో పర్యావరణ స్పృహ కలిగించడానికి వివిధ కార్యక్రమాలు ప్రదర్శనలు క్షేత్ర సాయి ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నారని పేర్కొన్నారు. ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ అధికారి దేవాజి మాట్లాడుతూ జాతీయ హరిత దళం కార్యక్రమాలు విద్యార్థుల్లో పర్యావరణ చైతన్యము కలగజేస్తాయని పేర్కొన్నారు. అనంతరం ప్రదర్శనలో ప్రతిభ కనబర్చిన విజేతలకు సర్టిఫికెట్లతో పాటు బహుమతులను ప్రధానం చేశారు. ప్రథమ బహుమతి కస్తూరిబా విద్యాలయం దహేగాం, ద్వితీయ బహుమతి కృష్ణవేణి ఉన్నత పాఠశాల కాగజ్నగర్, తృతీయ బహుమతి జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల చింతగూడ, ప్రోత్సాహక బహుమతులు కస్తూరిబా విద్యాలయం కౌటాల జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల, పెట్రోల్ పంప్ కాగజ్నగర్ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాల ఆసిఫాబాద్ పాఠశాల విద్యార్థులు విజేతలుగా నిలిచారు. ఈ కార్యక్రమానికి ఇన్చార్జిగా జిల్లా సైన్స్ అధికారి జాతీయ హరతదళం కోఆర్డినేటర్ కటకం మధుకర్, స్వచ్ఛంద సంస్థ అయిన స్వర్శ సోషల్ ఫౌండేషన్ చిలుకూరి సుశీల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మి నరసింహం, లెక్చరర్ దేవేందర్ జనార్దన్, తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఎన్నికల సందర్భంగా ప్రజలకు అవగాహన సదస్సు

**- పోలింగ్ కేంద్రాలను సందర్శించిన మంచిర్యాల డీసీపీ భాస్కర్**

**లక్షెట్టిపేట, డిసెంబర్ 08, ప్రభాతవార్త**

లక్షెట్టిపేట మండలంలోని జెండా వెంకటాపూర్ గ్రామంలో గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల సందర్భంగా లక్షెట్టిపేట పోలీసులు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా డీసీపీ భాస్కర్ ముఖ్య అతిథిగా పాల్గొని ముందుగా పోలింగ్ కేంద్రాలను పరిశీలించి, ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ... ఈ గ్రామంలో పలువురు ఇబ్బంది చేసిన వారిని, అల్లారలకు పలుపడే వారిని బైండ్ ఓవర్ చేయడం జరుగుతుందని డీసిపి అన్నారు. ఎన్నికలు ప్రజాస్వామ్య పండుగలా జరగాలని, ప్రతి ఓటు మన గ్రామానికి ఎంతో బలమని అన్నారు. అక్రమాలకూ, డబ్బు లేదా మద్యం ప్రలోభాలకు లోనుకాకుండా ప్రతి ఓటరు బాధ్యతతో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన ప్రజలను కోరారు. స్వచ్ఛమైన, న్యాయబద్ధమైన ఎన్నికలతో మంచి నాయకత్వం ఏర్పడతుందని అన్నారు. అలాగే గ్రామస్థులు ఎన్నికల సమయంలో శాంతి భద్రతా నియమాలను పాటించాలని, అధికారులు, పోలీసులు అందరూ ప్రజల సహకారంతో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా కృషి చేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ ప్రకాష్, సీఐ రమణమూర్తి, ఎస్ఐ గోపతి సురేష్, పోలీస్ సిబ్బంది, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.






కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

## నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

**- ఏసీపీ వెంకటేశ్వర్లు**

**వేమనపల్లి, డిసెంబర్ 08, ప్రభాతవార్త**

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ప్రజలు ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కేసులు తప్పవని జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు అన్నారు. రామగుండం కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ ఆదేశాల మేరకు సోమవారం నీల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని వేమనపల్లి, నీల్వాయి గ్రామలాలలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ ఫ్లాగ్ మార్చ్ ప్రధాన ఉద్దేశం గ్రామస్తులలో ప్రశాంతమైన ఎన్నికలు జరుగుతాయని నమ్మకాన్ని సృష్టించడం అలాగే పోలీసుల సన్నిద్యం ద్వారా సురక్షిత వాతావరణాన్ని అందించడం అని అన్నారు. సర్పంచ్ ఎన్నికలలో ప్రజలంతా నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎవరైనా ఎన్నికల సమయంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే అనవసరంగా గొడవలు జోలికి వెళితే కేసులు నమోదు చేస్తామని ఒకసారి కేసు నమోదు అయితే భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగాలకు అవకాశం కోల్పోతారని యువత గొడవలకు దూరంగా ఉండాలని అన్నారు. ఎన్నికల సమయంలో గ్రామాలలో ఎవరైనా డబ్బులు, మద్యం పంపిణీ చేస్తూ ఓటర్లను ప్రలోభ పెడితే గ్రామాల్లో అసాంఘిక కార్యక్రమాలు ఎవరైనా చేస్తే నేరుగా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఎలాంటి ప్రలోభాలు, బెదిరింపులుకు గురిచేసిన 100కు డయల్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నూర్ రూరల్ సీఐ బన్సీలాల్, నీల్వాయి ఎస్సై జగదీశ్వర్ రెడ్డి, కోటపల్లి ఎస్సై రాజేందర్, చెన్నూరు ఎస్సై సుబ్బారావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



రక్షణ ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, ఉద్యోగులు

# రక్షణతో కూడిన ఉత్పత్తే లక్ష్యం

**- ఆర్.కె 7 గని మేనేజర్ జె. తిరుపతి - ఘనంగా 56వ రక్షణ వారోత్సవాలు**

**నస్పూర్, డిసెంబర్ 8, ప్రభాతవార్త**

రక్షణతో కూడిన ఉత్పత్తే లక్ష్యంగా ఉద్యోగులు పని చేయాలని ఆర్.కె 7 గని మేనేజర్ జె. తిరుపతి అన్నారు. శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్.కె 7 గనిలో సోమవారం 56వ వార్షిక రక్షణ పక్షోత్సవాలను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గని ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గని మేనేజర్ జె. తిరుపతి ముఖ్య అతిథిగా పాల్గొని రక్షణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో గని మేనేజర్ జె. తిరుపతి మాట్లాడుతూ.. ఈ నెల 8వ తేదీ నుంచి 20వ తేదీ వరకు గనిలో రక్షణ పక్షోత్సవాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఆర్.కె 7 గని రక్షణ విభాగంలో గతంలో అనేక ప్రశంసలు, బహుమతులు సాధించిందని గుర్తుచేశారు. ఈ ఏడాది కూడా అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ, రక్షణ విభాగంలో గనికి మరిన్ని బహుమతులు వచ్చేలా కార్మికులు, అధికారులు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. త్వరలో గనిని సందర్శించనున్న రక్షణ తనిఖీ బృందం వారికి గని ఉద్యోగులందరూ సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. వారు ఇచ్చే సలహాలు, సూచనలను తూచా తప్పకుండా పాటిస్తూ, రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించడమే మన అందరి లక్ష్యం కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుర్తింపు సంఘం డిప్యూటీ జనరల్ సెక్రటరీ వీరభద్రయ్య, బ్రాంచ్ ఉపాధ్యక్షులు కొట్టే కిషన్ రావు హాజరై కార్మికులకు రక్షణ సూత్రాలపై దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో గని రక్షణ అధికారి సంతోష్ రావు, పిట్ ఇంజనీర్ ప్రవీణ్ కుమార్, పిట్ సెక్రటరీ సారయ్య, అండర్ మేనేజర్లు రవీందర్, రామ్, బాలకృష్ణ, సంక్షేమ అధికారి శాంతన్ తదితర అధికారులతో పాటు సూపర్ వైజర్లు, కార్మికులు పాల్గొన్నారు.

# సర్పంచ్ అభ్యర్థిపై గొడవకు దిగిన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు

**చింతలమానేపల్లి, డిసెంబర్ 8, ప్రభాతవార్త :**

మండలంలోని డబ్బా బారేగుడ గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి అబ్దుల్ రసీద్ తన కార్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వహిస్తున్న క్రమంలో డబ్బా బారేగుడ గ్రామానికి చెందిన తాక్రే వర ప్రసాద్, తాక్రే నవీన్ అనే వ్యక్తులు ప్రచారాన్ని అడ్డుకుని గొడవకు దారితీశారని అబ్దుల్ రసీద్ ఇచ్చిన పిర్యాదు మేరకు ఇద్దరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాము ఎస్ఐ ఇస్లావత్ నరేష్ తెలిపారు.

# తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణకు ఏర్పాట్లు చేపట్టాలి

**ఆసిఫాబాద్, డిసెంబర్ 8, ప్రభాతవార్త:**

తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కొరకు అవసరమైన ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే సూచించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన ఆవరణలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ ఏర్పాట్లను జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 9న ఉదయం 10 గంటలకు తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ నేపథ్యంలో ఏర్పాట్లు చేయాలని రహదారులు భవనాల శాఖ అధికారులను ఆదేశించారు. విగ్రహం వద్ద రంగుల పూలతో అందంగా అలంకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో రహదారులు భవనాల శాఖ అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి కిరణ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్



రక్షణ ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం



మొక్కకు నీరు పోస్తున్న జీఎం శ్రీనివాస్

# ఉత్పత్తి సాధనలో రక్షణను మరువకూడదు

**- సేఫ్టీ ప్లాన్స్‌పై అవగాహన తప్పనిసరి - ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్, కమిటీ కన్వీనర్ జి.కృష్ణమూర్తి**

**- శ్రీరాంపూర్ సీహెచ్‌పీలో ఘనంగా 56వ రక్షణ పక్షోత్సవాలు**

**నస్పూర్, డిసెంబర్ 8, ప్రభాతవార్త**

ఉద్యోగులు ఉత్పత్తి సాధనలో రక్షణను మరువకూడదని శ్రీరాంపూర్ జీఎం మునిగంటి శ్రీనివాస్, రక్షణ వారోత్సవాల ఇన్స్పెక్షన్ కమిటీ కన్వీనర్ (బెల్లంపల్లి ఏరియా ఇంజనీర్) జి. కృష్ణమూర్తి అన్నారు. శ్రీరాంపూర్ ఏరియాలోని కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్‌లో సోమవారం 56వ వార్షిక రక్షణ పక్షోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్, రక్షణ వారోత్సవాల ఇన్స్పెక్షన్ కమిటీ కన్వీనర్ (బెల్లంపల్లి ఏరియా ఇంజనీర్) జి. కృష్ణమూర్తి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ.. సంస్థలో రక్షణ పక్షోత్సవాలను జరుపుకోవడం ఒక ఆనవాయితీ మాత్రమే కాదని, అది మన బాధ్యత అని గుర్తుచేశారు. కంపెనీ వ్యాప్తంగా ఉద్యోగుల రక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ముఖ్యంగా ప్రతి ఉద్యోగి సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్స్ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పని ప్రదేశాల్లో తప్పనిసరిగా వ్యక్తిగత రక్షణ పరికరాలను ధరిస్తూ, తమ రక్షణతో పాటు సహచర ఉద్యోగుల రక్షణను కూడా ఎల్లవేళలా గమనించాలన్నారు. ఉత్పత్తి లక్ష్యాలను సాధించే క్రమంలో రక్షణను ఎట్టి పరిస్థితుల్లోనూ విస్మరించకూడదని, రక్షణతో కూడిన పని విధానంతోనే సంస్థ పురోగతి సాధ్యమని స్పష్టం చేశారు. రక్షణ పక్షోత్సవాల ఇన్స్పెక్షన్ కమిటీ కన్వీనర్ జి. కృష్ణమూర్తి మాట్లాడుతూ.. ప్రతిరోజూ రక్షణ ప్రతిజ్ఞతోనే ఉద్యోగులు తమ విధులను ప్రారంభించాలని సూచించారు. తాము సీహెచ్‌పీని సందర్శించిన సందర్భంగా అక్కడ పనిచేస్తున్న ఉద్యోగుల పని విధానాన్ని, వారు తీసుకుంటున్న జాగ్రత్తలను ప్రత్యక్షంగా తనిఖీ చేశామన్నారు. గతంలో జరిగిన ప్రమాదాలు, వాటి కారణాలను రక్షణ కమిటీ సభ్యులతో చర్చించామని, అటువంటి ఘటనలు పునరావృతం కాకుండా తీసుకోవాల్సిన పటిష్ట చర్యలపై దిశానిర్దేశం చేశామని తెలిపారు. వార్షిక రక్షణ పక్షోత్సవాల సందర్భంగా నిర్వహించిన ట్రేడ్ మెన్ టెస్టులలో విజేతలుగా నిలిచిన వారికి, అలాగే విధులను సమర్థవంతంగా, సకాలంలో పూర్తి చేసిన ఉత్తమ ఉద్యోగులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా అతిథులు ప్లాంట్ ఆవరణలో మొక్కలను నాటారు. అనంతరం కమ్యూనికేషన్ సెల్ కళాకారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, రక్షణ గీతాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా, ఏరియా ఇంజనీర్ టి. రమణ రావు, ఏరియా రక్షణాధికారి విజయ్ కుమార్, సీహెచ్‌పీ స్టాట్యూటరీ మేనేజర్ సుధీర్ కుమార్ ఝా, సీహెచ్‌పీ ఇన్చార్జి చంద్రలింగం, పిట్ కార్యదర్శి ఎస్.తిరుపతి, ఇన్స్పెక్షన్ కమిటీ సభ్యులు రక్షణ కమిటీ సభ్యులు, సీహెచ్‌పీ ఉద్యోగులు తదిరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎన్నికల మండల సహాయ అధికారి, ఎంపీడీవో శ్రీనివాస్

# ఎన్నికల ఖర్చు వివరాలను నమోదు చేయాలి

**- మంచిర్యాల జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు రాజేశ్వర్**

**తాండూర్, డిసెంబర్ 8, ప్రభాతవార్త :**

గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారం కోసం అభ్యర్థులు చేసే ఖర్చు వివరాలను రిజిస్టర్లలో పగడ్బందీగా నమోదు చేయాలని మంచిర్యాల జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు రాజేశ్వర్ ఆదేశించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం సర్పంచ్, వార్డు సభ్యులు ప్రచారంలో భాగంగా చేసే వ్యయం వివరాల నమోదుపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల పోటీ చేసే ప్రతి సర్పంచ్, వార్డు సభ్యులు ఎన్నికల ఖర్చు కోసం బ్యాంక్ ప్రత్యేక ఖాతాను ఓపెన్ చేయాలని సూచించారు. ప్రచారం పేరిట అభ్యర్థులు ఎన్నికల నియామావళికి విరుద్ధంగా ఖర్చు మించరాదన్నారు. ఎన్నికల మండల సహాయ అధికారి, ఎంపీడీవో శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల ఖర్చు చూపని అభ్యర్థులపై ఎన్నికల సంఘం నిబంధన ప్రకారం చర్యలు చూసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో తహసిల్దార్ జ్యోత్స్న, సీఐ దేవయ్య, ఎస్సై కిరణ్ కుమార్, మండల ఎన్నికల వ్యయ పరిశీకురాలు రశ్మిని, తదితరులు పాల్గొన్నారు.

# సాయి ఈశ్వర చారి ఆశయాన్ని సాధిద్దాం

**- సింగరేణి బీసీ అసోసియేషన్ శ్రద్ధాంజలి**

**నస్పూర్, డిసెంబర్ 8, ప్రభాతవార్త**

42 శాతం బీసీ రిజర్వేషన్ ఉద్యమం కోసం ఆత్మబలిదానం చేసుకున్న సాయి ఈశ్వర చారికి సింగరేణి బీసీ ఎంప్లాయిస్ అసోషియేషన్ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం నస్పూర్ ప్రెస్ క్లబ్ ప్రాంగణంలో శ్రద్ధాంజలి ఘటించారు. అసోషియేషన్ నాయకులు సాయి ఈశ్వర చారి చిత్రపటం వద్ద కొవ్వొత్తి వెలిగించి, పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్ లక్ష్య సాధన కోసం తమ ప్రాణాలను అర్పించిన సాయి ఈశ్వర చారి త్యాగం మరువలేనిదని కొనియాడారు. ఆయన ఆశయాన్ని సాధించే వరకు బీసీ ఉద్యమాన్ని కొనసాగిస్తామని వారు పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి బీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ శ్రీరాంపూర్ బ్రాంచ్ నుండి ఉపాధ్యక్షులు శ్రీనివాస్, బ్రాంచ్ కార్యదర్శి బరుపటి మారుతి, ట్రెజరర్ బద్రి బుచ్చయ్య, నాయకులు రఘురాం, మల్లేష్, రాందాస్, వెంగళ కుమారస్వామి, నరేష్, మదన్‌తో పాటు అసోషియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




నివాళులు అర్పిస్తున్న బీసీ అసోసియేషన్ నాయకులు

# విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాధికారి దీపక్ తివారి**



రికార్డులు పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్



విద్యార్థులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

**కెరమెరి, డిసెంబర్ 8 ప్రభాతవార్త :**

ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యాభ్యాసిస్తున్న విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాధికారి దీపక్ తివారి అన్నారు. సోమవారం జిల్లాలోని కెరమెరి మండలం సావర్‌ఖేఢా గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత, వంటశాల, పరిసరాల పరిశుభ్రత, రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు విద్యార్థుల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించాలని తెలిపారు. తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని, వారికి అర్థమయ్యే రీతిలో విద్యా బోధన చేయాలని తెలిపారు. తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో మాట్లాడుతూ పాఠశాలలో బోధన ప్రమాణాలు, మౌలిక వసతుల కల్పన, మధ్యాహ్నం భోజనం నాణ్యత పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో అవసరమైన అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేస్తున్న 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల పంపిణీ, స్వీకరణ కేంద్రాల ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ సిబ్బంది రాకపోకలు, సామగ్రి భద్రత, రవాణా, త్రాగునీరు, కూర్చోవడానికి సౌకర్యాలు, ఇతర లాజిస్టిక్ ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్షించి, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా విధులు సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్వాలిటీక్వాలిటీ ఉప్పులేటి శ్రీనివాస్ ఎంఈఓ ఆడే ప్రకాష్ ప్రధానోపాధ్యాయులు రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి సాధిస్తేనే సింగరేణి సంస్థకు భవిష్యత్తు

**- సింగరేణి సంస్థ పర్యావరణ కార్పొరేట్ జీఎం బి.సైదులు**




**బెల్లంపల్లి, డిసెంబర్ 08, ప్రభాతవార్త**

రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తిని సాధిస్తేనే సింగరేణి సంస్థకు రానున్న రోజుల్లో భవిష్యత్తు ఉంటుందని సింగరేణి రక్షణ వారోత్సవాల కమిటీ కన్వీనర్ సింగరేణి సంస్థ పర్యావరణ విభాగం కార్పొరేట్ జీఎం బి. సైదులు అన్నారు. సోమవారం బెల్లంపల్లి పట్టణంలోని శాంతిఖని బొగ్గుగని ఆవరణలో ఏర్పాటు చేసిన సింగరేణి 56వ రక్షణ పక్షోత్సవాల ప్రారంభ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సింగరేణి వ్యాప్తంగా నేడు రక్షణ పండుగ జరుపుకుంటున్నామని, ఈ రక్షణ వారోత్సవాల్లో ప్రతి కార్మికుడు అధికారులు భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. సింగరేణి బొగ్గు గనులలో పనిచేస్తున్న కార్మికులు రక్షణ సూత్రాలను మననం చేసుకోవాలని, రక్షనే ప్రథమం, రక్షణే భవిష్యత్తు, రక్షనే సర్వస్త్రం అని ఆయన అన్నారు. సింగరేణి సంస్థలు ప్రమాదాలు లేని సంస్థగా పేరు తీసుకువచ్చేందుకు అంకితమై పనిచేయాలన్నారు. ప్రతి ఒక్కరు రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి సాధనకు కృషి చేయాలన్నారు.

## బెల్ట్‌ను 16 గంటల పాటు నడిపిస్తేనే శాంతిఖని గని మనుగడ ఉంటుంది

**- మందమర్రి జనరల్ మేనేజర్ రాధాకృష్ణ**

బెల్లంపల్లి పట్టణంలోని శాంతికని బొగ్గుగని 16 గంటల పాటు బెల్టును నడిపిస్తేనే బొగ్గు గనికి మనుగడ ఉంటుందని మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ అన్నారు. శాంతిఖని బొగ్గుగని ఆవరణలో నిర్వహించిన రక్షణ వారోత్సవాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. మందమర్రి ఏరియాను బొగ్గు ఉత్పత్తిలో అగ్రగామిగా నిలిపేందుకు అధికారులతో కలిసి సమిష్టిగా కృషి చేస్తున్నట్లు జీఎం తెలిపారు. రామకృష్ణాపూర్ ఓపెన్ కాస్ట్ లో ఫేస్ 2 లో బొగ్గు ఉత్పత్తిని చేసేందుకు వీలుగా ప్రజాభిప్రాయ సేకరణ విజయవంతమైందని జీఎం పేర్కొన్నారు. కళ్యాణి ఖని ఓపెన్ కాస్ట్ నుంచి రానున్న కొద్ది రోజుల్లోనే ప్రతి రోజు మూడు రేకుల బొగ్గు రవాణా చేసేందుకు ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తున్నట్లు జీఎం తెలిపారు. మందమర్రి ఏరియా లోని కాసిపేట 1,2బొగ్గుగనుల్లో బొగ్గు ఉత్పత్తిని మెరుగుపరుస్తున్నట్లు జీఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచి సెక్రెటరీ దాగం మల్లేష్, ఫిట్ సెక్రెటరీ దాసరి తిరుపతి గౌడ్, డీవైజీఎం పి. శ్రీనివాస్, ఈ అండ్ ఎండీవైఎస్ఈ సముద్రాల శ్రీనివాస్, డీజీఎం బీ. దేశాయి, శాంతిఖని ప్రాజెక్ట్ అధికారి కదీర్, గని మేనేజేర్ సంజయ్ కుమార్ సిన్హా, గని రక్షనాధికారి పి.రాజు, రక్షణ కమిటీ సభ్యులు కార్మికులు అంతకు ముందు అధికారులు, కార్మికులు రక్షణ ప్రతిజ్ఞ చేశారు.

# బీసీ కులాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడిగా మంచర్ల సదానందం ఎన్నిక

**మంచిర్యాల, డిసెంబర్ 08, ప్రభాతవార్త**

బీసీ కులాల ఐక్యవేదిక మంచిర్యాల జిల్లా అధ్యక్షునిగా మంచర్ల సదానందం ఎన్నికయ్యారు. ఆదివారం రోజున హైదరాబాదులోని మల్కాజ్గిరి భరత్ నగర్‌లో గల రాష్ట్ర కార్యాలయంలో నిన్న జరిగిన రాష్ట్రస్థాయి కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు కామల్ల ఐలన్న చేతుల మీదుగా మంచిర్యాల జిల్లా అధ్యక్షునిగా నియామకపు ఉత్తర్వులు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాపై నమ్మకంతో మంచిర్యాల జిల్లా అధ్యక్షునిగా అవకాశం కల్పించిన ఐలన్నకి కృతజ్ఞతలు తెలియజేస్తూ నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా బీసీ డిమాండ్ల సాధన లక్ష్యంగా పంచాయతీ నుండి పార్లమెంటు దాకా మేమెంతో మాకు అంత రిజర్వేషన్ల సాధనే లక్షణంగా పనిచేస్తానని తెలియజేస్తున్నాను.



# అసిస్టెంట్ కుక్ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**- నస్పూర్ ఎంఈఓ పద్మజ**

**నస్పూర్, డిసెంబర్ 8, ప్రభాతవార్త**

నస్పూర్ మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ) యందు ఖాళీగా ఉన్న 2 అసిస్టెంట్ కుక్ పోస్టుల భర్తీకి స్థానిక మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు నస్పూర్ మండల విద్యాధికారి పద్మజ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశం స్థానిక మహిళా అభ్యర్థులు మాత్రమేనని, 7వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని, వయస్సు 18 నుంచి 45 సంవత్సరాల మధ్య ఉండాలని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 9వ తేదీ నుంచి 13వ తేదీ వరకు నస్పూర్ మండల విద్యావనరుల కార్యాలయంలో దరఖాస్తులను సమర్పించాలని ఆమె సూచించారు. దరఖాస్తుతో పాటు అభ్యర్థులు స్టడీ సర్టిఫికేట్లు, ఆధార్ కార్డు, 2 పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు జతచేయాలని ఎంఈఓ పద్మజ పేర్కొన్నారు. అభ్యర్థులు గడువులోగా దరఖాస్తు చేసుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.



# మండల పరిషత్ కార్యాలయంలో పిఓలకు ప్రత్యేక శిక్షణ

**లక్షెట్టిపేట, డిసెంబర్ 08, ప్రభాతవార్త**

మండల పరిషత్ కార్యాలయం లక్షెట్టిపేట యందు 6వ తారీకు ఆబ్సెంట్ అయిన పిఓలకు ప్రత్యేక శిక్షణ ఇచ్చినట్లు ఎంపీడీవో కే. సరోజ తెలిపారు. ఈ సందర్భంగా తను మాట్లాడుతూ... ట్రైనింగ్ ఇవ్వడం, పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ గురించి వివరించడం, గ్రామాల పోలింగ్ సరళిని గమనిస్తూ ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా నోడల్ అధికారి శంకర్, ఎంపీడీవో. సరోజ, సుపెరిడెంట్ దేవేందర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఏట మధుకర్ మరణానికి కారణమైన వారిని వెంటనే అరెస్టు చేయాలి

**- మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షుడు కోడి రమేష్ డిమాండ్**

**బెల్లంపల్లి, డిసెంబర్ 08, ప్రభాతవార్త**




మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గం వేమనపల్లి మండల అధ్యక్షులు ఏట మధుకర్ మరణానికి కారకులైన వారిని శిక్షించాలని సోమవారం రోజున బెల్లంపల్లి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షులు కోడి రమేష్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ వేమనపల్లి మండల అధ్యక్షుడు ఏట మధుకర్ ఆత్మహత్య చేసుకొని సుమారు రెండు నెలలు పూర్తి అయినా కూడా ఇప్పటివరకు కారకులైన వారిని అరెస్టు చేయలేదు. మధుకర్ చనిపోయే ముందు సూసైడ్ నోట్లో నా చావుకి కారణం రుద్రభట్ల సంతోష్, గాలి మధు, చింతకింది కమల అని పేర్లతో సహా వివరంగా రాసి ఉన్నా కూడా వారిని అరెస్టు చేయలేదు.
అంతేకాకుండా సుమారు వారం రోజుల క్రితం వారు పెట్టుకున్న ముందస్తు బైల్ పిటిషన్ హైకోర్టులో సుప్రీంకోర్టులో కొట్టి పొట్టి వేసినప్పటికీ పోలీసు వారు ఇంతవరకు అరెస్టు చేయకపోవడం శోచనీయం గతంలో అదే మండలానికి చెందిన ఎంపీపీ దుర్గం శివరాం హత్య జరిగినప్పుడు కూడా వేమనపల్లి చెన్నూరు నియోజకవర్గంలో ఉన్నప్పుడు ఈ గడ్డం వినోద్ యే ఎమ్మెల్యే బెల్లంపల్లి నియోజకవర్గంలో వేమనపల్లి మండలం ఉండగా మరి ఇప్పుడు కూడా వినోద్ ఎమ్మెల్యేగా ఉండి మరి అప్పుడు కావచ్చు, ఇప్పుడు కూడా ఈ రాజకీయ హత్యకు కారకులైన వారిని అరెస్టు చేయకుండా కాపాడుతున్నాడా అని భారతీయ జనతా పార్టీ తరుపున మేం ప్రశ్నిస్తున్నము అని అన్నారు. ఒకవేళ నిందితులను పోలీసులు వెంటనే అరెస్టు చేయని పక్షాన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని మరియు ఎసిపి కార్యాలయాన్ని భారీ ఎత్తున భారతీయ జనతా పార్టీ ముట్టడి చేస్తుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాచర్ల సంతోష్ కుమార్, బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు ధార కళ్యాణి, కాసిపేట మండల అధ్యక్షుడు సూరం సంపత్ కుమార్, భీమిని మండల అధ్యక్షుడు కొంక సత్యనారాయణ, నేన్నెల మండల అధ్యక్షుడు అంగిలి శేకర్, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గోమాస కమల, పట్టణ ఉపాధ్యక్షులు సల్లం సుమలత, లీగల్ సెల్ కన్వీనర్ గోలి శ్రీనివాస్, ప్రసన్న, ఎర్రోజు శ్రీనివాస్, కోదాటి కళావతి, తోటపల్లి ఓం సాయి, కార్యకర్తలు మరియు నాయకులు పాల్గొన్నారు.